www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప
బుధవారం 09 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వరద**




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు, స్టాఫ్ నర్సులు కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో హెచ్‌డిసి కో చైర్మన్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అధ్యక్షతన ఏర్పాటైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి హెచ్ డిసి చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ముందుకెళుతున్నది అన్నారు. ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పేషంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యులు, స్టాఫ్ నర్సులు బాగా శ్రమిస్తున్నారని, మిగతా 2పేజీలో

## పులివెందుల టీడీపీ నేతల బాహాబాహీ

# రోడ్డెక్కిన.. తమ్ముళ్లు





- ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిపై దాడికి యత్నం
- మంత్రి సవిత, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి వారించినా తగ్గని నేతలు
- అధిష్టానానికి ఫిర్యాదులు.. వాస్తవ పరిస్థితిపై నివేదిక
- ఇప్పటికే జిల్లా నేతల లుకలుకలపై రాష్ట్ర అధ్యక్షుడు పల్లా అధినేతకు ఫిర్యాదు



కడప బ్యూరో - మేజర్ న్యూస్

జిల్లాలో తెలుగుదేశం పార్టీ నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. ఆధిపత్యం కాస్తా ముదిరి దాడులకు దారితీస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ జిల్లా పర్యటనలో నేతల ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపించింది. లుకలుకలు బయటపడ్డాయి. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. దీనిపై పల్లా తీవ్ర అసహనం వ్యక్తం చేసి అధినేత, సీఎం చంద్రబాబుకు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇది గడిచి గంటల వ్యవధిలోనే పులివెందుల టీడీపీ నాయకులు కుమ్ములాటకు దిగారు. జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి ముందే బాహా బాహీకి తలపడ్డారు. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిపై దాడికి యత్నించారు. మంత్రి వారించి సమావేశాన్ని ముగించి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. దీంతో పులివెందులలో ఉద్రిక్త పరిస్థితి కనిపించింది. 2లో

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి 4లో

రైతును ముంచిన పురుగుల మందులు 4లో

దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి 8లో

## పసుపు రైతు...
# కష్టానికి ఫలితం

**రూ.14 వేలకు చేరుకున్న క్వింటాల్ ధర**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గత కొన్ని ఏళ్లుగాపసుపుకు ధర లేక రైతులు దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది పంట చేతికి వచ్చాక ప్రస్తుతం క్వింటాల్ పసుపు ధర రూ.14 వేలకు చేరుకుంది. పంట సాగులో రైతులు కష్టానికి తగ్గ ఫలితం వచ్చిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ధరలు లేక చాలామంది రైతులు పసుపు పంట సాగు చేయడమే తగ్గించారు. గతంలో క్వింటాల్ పసుపు ధర రూ.5500 నుంచి రూ.7,000వేల వరకు ధర పలికింది పసుపు కొమ్ముల నాణ్యత పరంగా ధరలు ఉంటాయి. ఈ ధరల వల్ల మిగతా 3పేజీలో

## టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా
# ముందుకు వెళ్దాం

**స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తాం**

**చేనేత శాఖ మంత్రి సవిత**




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ నందు టిడిపి నాయకుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేనేత శాఖ మంత్రి సవిత మరియు జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం సాధించాలని విజయం సాధనకు ఒక ప్రణాళిక ప్రకారం టిడిపి నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పార్టీ కోసం మిగతా 2పేజీలో

## సీతారాముల కల్యాణానికి
# ఏర్పాట్లు ముమ్మరం..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**తితిదే ఈఓ జె.శ్యామల రావు, జేఈఓ వీరబ్రహ్మంతోకలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగిన ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన మిగతా 2పేజీలో

# జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి


(మొదటి పేజీ తరువాయి)




స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, ఐఎమ్ఏ అధికారులు ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు ప్రత్యేక సహకారం అందించడం అభినందనీయం అన్నారు. స్థానిక నాయకులతో పాటు పలువురు సేవా దృక్పథం ఉన్న వారు ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు సాయం చేయడం జరుగుతోందని ఈ విషయం అభినందనీయమన్నారు. ఈ ఆసుపత్రిలో వైద్యం తీసుకుని వెళ్లిన వారు కూడా ఆసుపత్రి అభివృద్ధికి తమవంతు సాయం అందించిన వారు కూడా చాలామంది ఉన్నారన్నారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పి4 విధానాన్ని మన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా ఫాలో అయితే మంచి ఫలితాలను సాధించగలమన్నారు. ఆసుపత్రిలో పరికరాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం జరుగుతుందన్నారు. వివిధ విభాగాలలో కొరత ఉన్న సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేనున్నానంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వారు చొరవ తీసుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఆ దిశగానే.. జిల్లా అధికార యంత్రాంగం, ఆసుపత్రి సిబ్బంది, ఐఎమ్ఏ అధికారులు కృషి చేస్తున్నందుకు భినందనలు అన్నారు. ఆసుపత్రికి కావలసిన సరిపడా మందులు, అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు జిల్లా కలెక్టర్ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆయన ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి అవసరం ఉందన్నారు. రోగులకు అందించే ఆహారం ఆరోగ్యకరంగా, రుచికరంగా అందించేలా శ్రద్ధ వహించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మెరుగు పరుస్తామని అన్నారు.తల్లి కడుపులో పడ్డప్పటి నుండి బిడ్డ పుట్టి బాగా చదివి ప్రయోజకులు అయ్యేంత వరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తోందన్నారు. వైద్యం, విద్య పైన ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలను రోగులకు అందించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సహాయ సహకారాలు, సంక్షేమ ఫలాలను అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు, ఏపీఎమ్ఎస్ఐడిసి డిఈ నాగ వెంకటేశ్వర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు, స్థానిక యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంగా ముందుకు వెళ్దాం


(మొదటిపేజీ తరువాయి)



కష్ట పడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని వారికి పార్టీ ఎప్పుడు అండగా నిలు స్తుందని ప్రతి కార్యకర్త కష్ట పడి పని చేయాలని సూచించారు. అనంతరం బీటెక్ రవి మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి తమ లక్ష్యమని వచ్చే ఎన్నికల్లో తప్పకుండా పులివెందులలో ఎ మ్మెల్యే స్థానాన్ని టిడిపి కైవసం చేసుకుం టుందని పేర్కొన్నారు. ఏ పార్టీలో అయినా నాయకుల మధ్య చిన్న చిన్నవి వేదాలు ఉం డడం సహజమేనని అయితే పార్టీ గెలుపు కోసం అందరూ సమిష్టిగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తల సర్వసభ్య సమావేశంలో తెలుగు తమ్ముళ్ల మధ్య కాస్త వాగ్వాదం జరగడం జరిగింది అయితే నాయకుల చొరవతో వెంటనే సర్ది చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్థసారధి రెడ్డి, వెంకటరామిరెడ్డి, సంజీవరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లిలో లా అండ్ ఆర్డర్‌ను పటిష్టం చేయండి

## కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లి మండలంలో లా అండ్ ఆర్డర్‌ను పటిష్టంగా నిర్వహించాలని కడపజిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి వేంపల్లె సీఐ నర్సింహులును కోరారు. వేంపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నరసింహులును మంగళవారం జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి సీఐ ని సన్మానించారు. అనంతరం జయరామిరెడ్డి మాట్లాడుతూ వేంపల్లి లో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా నిర్వహించాలని , నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని సీఐ ని కోరారు. స్పందించిన సీఐ నర్సింహులు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామని, అలాగే లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా నిర్వహించి, మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు నంభూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముళ్ళ తగువు! ఇలాగైతే మహా నష్టం

(కడప బ్యూరో – మేజర్ న్యూస్)

తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన మహానాడుకు ఈసారి కడప వేదిక కానుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన జిల్లా నేతలు ఆధిపత్యపోరుకు ప్రయత్నిస్తున్నారు. తమ పైత్యాన్ని చూపుతున్నారు. మహానాడు ప్రాంగణాలను పరిశీలించేందుకు కడపకు వచ్చిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ముందే కడప నేతలు పిల్లిమొగ్గలేశారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. బహిరంగ విమర్శలకు దిగారు. జిల్లా నేతలు రెండు వర్గాలుగా విడిపోయారు. ఈ విషయం పల్లాకు స్పష్టంగా అర్థమైంది. ఇందులో ఒకరు ప్రతిపాదించిన ప్రాంగణ స్థలాన్ని మరొకరు అంగీకరించడం లేదు. మరోకరు ప్రతిపాదించే ప్రాంతాన్ని ఇంకొకరు పరిగణలోకి తీసుకోవటం లేదు. ఈ క్రమంలో పల్లా మూడు ప్రాంగణ స్థలాలను పరిశీలించి అధినేత నిర్ణయం తీసుకుంటారని చెప్పి తప్పుకున్నారు. వాస్తవానికి ఈమూడు పరిశీలించిన తరువాత ప్రాధాన్యతాక్రమంలో వాటిని ఎంపిక చేసి అధిష్టానానికి నివేదించారు. కానీ కడపలో పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. ఏకాభిప్రాయం కుదిరే అవకాశం లేదు. మూడు ప్రాంగణాలు నేతలందరూ కలిసికట్టుగా పరిశీలించనే లేదు. ఒక వర్గం నేతలు పల్లాతో కలిసి ఉంటే మరో వర్గం దూరంగా ఉంది. ఈ విషయం స్పష్టంగా కనిపించింది. అయితే పల్లా మాత్రం ఇరువర్గాల రెండు వర్గాల నేతలతో చర్చించి వెళ్ళారు. ఈ నేపథ్యంలో కడప నియోజక వర్గానికి చెందిన నేతపై భూకబ్జా ఆరోపణలు చేస్తూ కొంత మంది ఉద్దేశపూర్వకంగా తన వద్ద ఆందోళన చేశారని గ్రహించిన పల్లా వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఏదైనా ఫిర్యాదు చేయదలుచుకుంటే తాము పార్టీ కార్యాలయంలో ఎప్పుడూ అందుబాటులోనే ఉంటూ గ్రీవెన్సీ నిర్వహిస్తున్నామని, అక్కడ వచ్చి ఫిర్యాదు చేయవచ్చని, అలా కాకుండా ఇలా నిరసన వ్యక్తం చేయడం ఏమిటని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కడపలో జరిగిన ఈవ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఇంటలిజెన్స్ అధికారులు కూడా వాస్తవ పరిస్థితిని వివరిస్తూ నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. పల్లా జిల్లా దాటకముందే అధిష్టానం ఆరా తీసినట్లు సమాచారం.

**పులివెందులలో నేతల బాహాబాహీ..**

తాజాగా మంగళవారం పులివెందులలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో పులివెందుల టీడీపీలో విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీ ఇన్చార్జ్ బీటెక్ రవి, టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిల మధ్య చాలాకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇరువర్గాలకు చెందినవారు బాహా బాహీకి దిగారు. మంత్రి సవిత సమీక్షలో బీటెక్ రవి, రాంగోపాల్ రెడ్డి వర్గీయులు వివాదానికి దిగారు. వేదికపై కూర్చునేందుకు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వెళ్లారు. దీంతో ఆయన వేదికపై ఉండ కూడదని బీటెక్ రవి వర్గీయులు గొడవకు దిగారు. రాంగోపాల్ రెడ్డి కిందికి దిగిపోవాలని నినాదాలు చేశారు. దీంతో సమావేశం రసాభాసాగా మారింది. టీడీపీ సీనియర్ నాయకులు పేర్ల పార్థసారధి వర్గం నేతలు ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో వేదికపైకి ఎక్కిన పార్థ వర్గీయులు ఎమ్మెల్సీపై దాడికి యత్నించారు. మంత్రి సవిత, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కానీ పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను అదుపు చేశారు. సమావేశం యధావిధిగా కొనసాగింది. అయితే సమావేశం ఆద్యంతం ఈలలు, కేకలు, అరుపులతోనే గందరగోళంగా సాగింది.

**ఇలాగైతే 'మహా' కష్టం..**

కాగా రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా నిర్మించాలని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అందుకే ప్రభుత్వ పాలన, పార్టీ కార్యక్రమాలు రెండింటికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నేతలకు సూచించారు. అయితే జిల్లా టీడీపీలో ఆధిపత్య పోరు సాగుతుండగా ప్రధానంగా పులివెందుల నేతల మధ్య వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వర్గాల మధ్య గత కొద్ది నెలలుగా ఈ పోరు రచ్చకెక్కింది. ఇసుక టెండర్లు, రేషన్ డీలర్ల పోస్టుల విషయంలో విభేదాలు బయటపడ్డాయి. ఇసుక టెండర్ల తమ వారికే దక్కాలని బీటెక్ రవి వర్గీయులు కడప కలెక్టరేట్‌లో హడావుడి చేశారు. అది మరకముందే, రేషన్ డీలర్ల పోస్టులు తమ వర్గీయులకే దక్కాలని, మరెవ్వరినీ పరీక్షకు అనుమతించొద్దని బీటెక్ రవి వర్గం రాద్ధాంతం చేసింది. అప్పట్లో రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఆందోళన కూడా చేశారు. ఇదిలా ఉండగా వేంపల్లి ట్రిపుల్‌ఐటీలో ఎమ్మెల్సీ జోక్యం చేసుకుంటున్నారని వేముల టీడీపీ నేత పార్థసారధి రెడ్డి వర్గం నేతలు కూడా రాంగోపాల్‌రెడ్డిపై గుర్రుగా ఉన్నారు. ఈ క్రమంలో పులివెందుల టీడీపీ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇప్పుడు ఏకంగా దాడులకు దిగారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఒక వైపు మహానాడును కడపలో ఘణంగా నిర్వహించాలని అధిష్టానం ప్రయత్నిస్తుంటే జిల్లా నేతలు మాత్రం రోడ్డెక్కి కుమ్ములాటలకు దిగుతున్నారు. ఇలాగైతే మహానాడును విజయవంతం చేయడం సాధ్యం కాదని టీడీపీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోతే పార్టీ నిర్వహించే కార్యక్రమం ఎలా సక్సెస్ అవుతుందని పలువురు కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకోవాలని, పులివెందులలో టీడీపీలో నెలకొన్న వర్గపోరును, జిల్లా నేతల మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరును చక్కదిద్దాలని టీడీపీ నేతలు కోరుతున్నారు.

# ఏర్పాట్లు ముమ్మరం..!

(మొదటి పేజీ తరువాయి)



సమావేశ మందిరంలో... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, తితిదే ఈఓ జె.శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో కలిసి శ్రీ కోదండరామ స్వామివారి కల్యాణోత్సవ ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. అశేష భక్తజన సందోహం మధ్య కన్నుల పండు గగా జరిగే ఈ మహోత్సవానికి.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా హాజరు కానున్నారన్నారు. కొన్ని సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ఈ కళ్యాణోత్సవం జరుగుతోందని, అందులో భాగంగా సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పని చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, రావ చ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరి గిందన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సామర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్కుల ఏర్పాటు మొదలైన అన్ని అంశా లపై జరుగుతున్న ఏర్పట్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. తితిదే ఈవో జె.శ్యామల రావు మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభా గాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయడా నికి అధికారులను సన్నద్ధము చేయడం జరిగిందన్నారు. అంతకు మునుపు తితిదే ఈఓ జె. శ్యామల రావు, తితిదే జెఈఓ వీరబ్రహ్మం శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కథోలిక ప్రతినిధి ఇనాన్సుయోకు ఘన స్వాగతం పలికిన పెనుబాల దంపతులు



కడప, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కడప కథోలిక డయాసిస్ బిషప్ గా సగినాల పాల్ ప్రకాష్ పట్టాభి షేకం నేడు బుధవారం కడప మారియా పురం సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో జరగనున్న నేపథ్యంలో అంతర్జాతీయ కథోలిక ప్రతినిధి గా వాటికన్ సిటీ నుంచి ఇనాన్సుయో, హైదరాబాద్ నుంచి కార్డినల్ పూల అంతోనిలు మంగళవారం కడప ఎయిర్ పోర్ట్ లో దిగారు ఈ సందర్భంగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత పెనుబాల విజయ కుమార్. ఆయన సతీమణి మౌనికలు వారికి ఘన స్వాగతం పలికి, సన్మానించారు ఈ సంద ర్భంగా విజయ కుమార్ పెనుబాల మాట్లాడుతూ కథోలిక క్రైస్తవ ప్రతిని ధులుగా వారు కడపకు రావడం తమకెంతో సంతోషంగా ఉంద న్నారు. ఇది కడప చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు నేడు సగినాలకు జరుగు పట్టాభిషేక మహోత్సవంలో జిల్లా ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం వారిని ర్యాలీగా కాన్వాయ్ లో తీసుకొచ్చి బిషప్ హౌస్‌కు చేర్చారు. ఇందులో నల్గొండ, హైదరాబాద్, శ్రీకాకుళం పీఠాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని వాసవి నగర్‌లో నివాసం ఉంటున్న శెట్టిపల్లె ఇబ్రహీం ఆరోగ్యం సరిగా లేనందున చికిత్స కొరకు తిరుపతికి తీసుకెళ్లడం జరిగింది. తిరుపతిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి మండల కన్వీనర్లు సీఎం భాష హనుమంత్ రెడ్డి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మనీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతు... కష్టానికి ఫలితం

(మొదటి పేజీ తరువాయి)




పంట సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితులు నెలకొన్నాయి రాజుపాళెం మండలంలో టంగుటూరు గ్రామ రైతులు కానగూడూరు, జిల్లెల్ల తదితర పొలాల్లో సుమారుగా 380 ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్లపంట దిగుబడులు వస్తాయి గత 14 ఏళ్ల క్రితం క్వింటాల్ పసుపు ధర18 వేలు రికార్డుస్థాయిలో నమోదయిందిఆ తర్వాత పసుపు ధరలు కుప్పకూలుతూ వచ్చాయి పంట సాగులో ఎకరాకు1.40 నుంచి 1.60 లక్షల వరకు పెట్టుబడులు అవుతాయి కౌలుకు తీసుకొని పంట సాగు చేసే రైతులకు అదనంగా పెట్టుబడులు పెట్టాల్సిఉంటుంది ఎకరాకు మునుగుత్త కౌలు 25 నుంచి30 వేల ధర చెల్లిస్తారు. గత ఏడాది పుట్టి 10 వేల తో విత్తన పసుపును రైతులు కొనుగోలు చేశారు ఎకరాకు 4 పుట్టిల నుంచి5 పుట్ల వరకు విత్తన పసుపు కొమ్ములు అవసరం అవుతాయి విత్తన పసుపు కొమ్ములకేఎకరాకు 40 నుంచి 50 వేలు ఖర్చు చేశారు వేప,కానుగా చెక్క డి ఏ పి ఇతర రసాయనిక ఎరువులు పురుగుమందులు ఎకరాకు 20 వేలు పంట కోత దశలో భూమిలో నుంచి పసుపుకొమ్ములు వేరు చేసేందుకు తవ్వకాలు పసుపు కొమ్ముకు ఉన్న బొచ్చును తీసేందుకు కూలీలు ఖర్చులు ఎకరాకు రూ40 వేలు ఆ తర్వాత పసుపు కొమ్ములను ఉడకబెట్టి ఎండ పెట్టేందుకు అదనంగా రూ15 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది 9 నుంచి10 నెలల పంటకాలంలో ప్రతి 15 రోజులకు ఒకసారి నీటి తడులను అందించాల్సి ఉంటుందిఇన్ని రకాలుగా పసుపు పంటసాగు కోసం రైతులు అహర్నిశలు పాటు పడాల్సి ఉంటుంది ఏది ఏమైనా ప్రస్తుతం పసుపు కు ధరలు పెరగడంతో రైతులు ఊరట చెందుతున్నారు

# పెద్దమ్మతల్లికి బియ్యం వితరణ



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** పట్టణం లోని యస్సి కాలనిలో వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి బోనాలను పురస్కరించుకుని బీజేపీ మహిళా నాయకురాలు మెరుగు అరుణ కుమారి అన్నదానానికి బియ్యం ప్యాకెట్లు అందచేశారు. ఈ సంద ర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్ప దని ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వారికి అన్నదానం పవిత్రమైన ఒక గొప్ప సంస్కృతని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలని ప్రజలు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ఆర్టీసీ డిపోమరమ్మత్తులను పరిశీలించిన డిఎం

## కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న మరమ్మతులను మంగళవారం బద్వేల్ ఆర్టిసి డిపో మేనేజర్ జనార్ధన్ పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ వారు ప్రయాణికులకు అంది స్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరు మామిళ్ల ఆర్టిసి బస్టాండ్‌లో గత నెల రోజుల నుండి మరమ్మతులు జరుగు తున్నాయని, వీలైనంత త్వరలో ఆర్టీసీ బస్టాండ్ ను అన్ని సౌకర్యాలతో తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమన్నారు. ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట అదనపు బస్సులను నడుపుతామన్నారు. పోరుమామిళ్లలో కార్గో సేవలు అందుబాటులో తీసుకురావడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన ధరలు అందుబాటులో ఉండే విధంగా కార్గో సేవలు ఏర్పాటు చేశామని, ఎవరైనా డబ్బులు అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పన్నారు. ప్రజలకు కార్గో సేవలను మరింత చేరువ అయ్యేవిధంగా డోర్ డెలివరీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బి. కోడూరు కు బస్సు సౌకర్యం రామ లక్ష్మయ్య అనే వ్యక్తి అర్జీ ఇవ్వగా డి ఎం దానిని పరిశీలించి వీలైనంత త్వరలో బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.

# గ్రామాలను పచ్చదనంతో నింపాలి

## ఇంటింటా తడి పొడి చెత్త సేకరించాలి
## స్వచ్ఛ ఆంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఊర్మిళాదేవి



వల్లూరు, మేజర్‌న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర గ్రామాల్లో పరిసరాల పరిశు భ్రత ఇంటింటా చెత్త సేకరణ లక్ష్యంగా గ్రీన్ అంబాసిడర్లు పనిచేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి ఊర్మిళాదేవి అన్నారు, మంగళవారం మండల పరిధిలోని వల్లూరు గ్రామపంచాయతిపరిధిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పర్యటించారు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ ను పరిశీలించారు తడి పొడి చెత్తను వేరు చేసి వాడిన కూరగాయల వ్యర్థాలతో వానపాముల ద్వారా వర్మీ కంపోస్టుతయారు చేయాలన్నారు తడి పొడి చెత్తతో సంపదను సృష్టించాలన్నారు అందుకు అనుగుణంగా గ్రీన్ అంబాసిడర్లు గార్డులు పనిచేయాలన్నారు వారికి తగిన సూచనలు సలహాలు అందించారు ఇంటిలో వ్యర్థాలు నిల్వ ఉండకూడదని డస్ట్ బిన్నులు తప్పనిసరిగా వాడేటట్లు సూచించా లన్నారు గ్రామ అభివృద్ధి జరగాలంటే పంచాయతి కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలన్నారు గ్రామాన్ని ఆరోగ్యవంతం పచ్చదనంగా తీర్చిదిద్దే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ మురుగు నీరు పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు గ్రామస్థాయిలో ప్రజలకు మురుగు నీరు రోడ్లపై వదలకుండా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు ఈ కార్యక్ర మంలో ఎం ఐ ఎస్ కన్సల్టెంట్ శివ నారాయణ జిల్లా కన్సల్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, కోఆర్డినేటర్ సందీప్, ఎంపీడీవో రఘురాం, వీఎన్ పల్లె ఎంపీడీవో, ఆర్పి దేవేందర్ రెడ్డి, వల్లూరు గ్రామపంచాయతి కార్యదర్శి శ్రీనివాసులు, ఎం ఆర్ సి నాగమణి, గ్రీన్ అంబాసిడర్లు గార్డులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను కాపాడుకొందాం

## రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాల అభివృద్ధికి గ్రంథాలయ సెస్ ను ఉపయోగించాలి, వాటి ప్రగతికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ కోరారు. అభ్యుదయ రచయితల సంఘం, ఇంటాక్ కడప చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో "గ్రంథాలయోద్యమ పునర్వికాస ఉద్యమ వేదిక సభ " మంగళవారం సాయంత్రం సి.పి బ్రౌన్ గ్రంథాల యంలో నిర్వహించా రు. ముఖ్యఅ తిథిగా ప్రఖ్యాత నాటక రచయి త,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ 1960లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ యాక్ట్ ప్రకారం ప్రజలు కట్టే పన్నులల్లో 8 శాతం గ్రంథాల సెస్ ఉందని ఆ నిధులను గ్రంథాలయాల ప్రగతికి ఉపయోగించాలని కోరారు. పది సంవత్సరాల కాలంలో రూ. 350 కోట్లకు పైగా గ్రంథాలయాల సెస్సు ప్రభుత్వం వసూలు చేసిందని అందులో నుంచి కేవలము రూ. 20 కోట్ల మించి ఖర్చు చేయలేదని విశ్లేషించారు. గ్రంథాలయాలు సిబ్బంది కొరత, భవనాల లేమి, కొత్త పుస్తకాలు కొనుగోలు చేయ లేకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న అని తెలి పారు. సాహిత్య సాంస్కృతిక రంగాల పట్ల నేటి సమాజానికి సరైన అవగాహన లేకుండా పాఠ్యాంశాలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలోనూ గ్రంథా లయ పునర్వికాస ఉద్యమ వేదిక సభలు నిర్వహించిన అనంతరం 27వ తేదీన రాష్ట్ర స్థాయి సదస్సు ను రచయితలు, గ్రంథాలయ అభిమానులు, సాహితీవేత్తలతో నిర్వహించనున్నామని తెలిపారు. జ్ఞాన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో కదలాలని ఆకాంక్షించారు. అరసం కడప జిల్లా అధ్యక్షులు ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రంథాలయ బలోపేతం చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సామాజిక మాధ్యమాల ప్రవాహంలో అసలైన జ్ఞానం కోల్పతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరానికి పుస్తకాల పట్ల సామాజిక విలువల పట్ల చైతన్యం కల్పించడానికి గ్రంథాలయ ఉద్యమం ఒక ప్రధాన వాహికగా నిలుస్తుందన్నారు. ఆత్మీయ అతిథిగా గౌరవ అతిథిగా ఇంటాక్ జాతీయ పాలకమండలి సభ్యులు లయన్ కె చిన్నపరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం మరో స్వాతంత్ర్య పోరాటమన్నారు. గ్రంథాలయం మరో దేవాలయమన్నారు. తొలి తెలుగు శాసనం ప్రాధాన్యత జనం మధ్యలో తీసుకువెళ్లామన్నారు. చిన్నపరెడ్డి పాఠశాల విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకొని వచ్చి, వారికి నిజమైన జ్ఞానాన్ని అందించడానికి ఇంటాక్ కూడా భాగస్వామ్యం వహిస్తుందన్నారు. ప్రత్యేక అతిథి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కడప జిల్లా శాఖ అధ్యక్షులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ ఒకప్పుడు బాగా వెలుగొంది ఎన్నో విలువైన, అరుదైన పుస్తకాలను కలిగి, ఎంతోమంది పాఠకులను కలిగిన గొప్ప గ్రంథాలయాలు నేడు ఉనికిని కోల్పోతున్నాయన్నారు. సిపి బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు ఆచార్య జి పార్వతి మాట్లాడుతూ గతంలో గ్రంథాలయ ఉద్యమం ద్వారా ప్రజలు చైతన్యం అయ్యా రన్నారు. పుస్తక పఠనం మేధ స్సును పెంచుతుందన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు గ్రంథాల యాలాను అలవాటు చేయాల న్నారు. పుస్తకాలు మనస్సును ఆహ్లాదంలో ఉంచు తాయ న్నారు. ఈ కార్యక్ర మంలో అరసం గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగా, వైయస్సార్ కడప జిల్లా కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ రాజగోపాల్ రెడ్డి , గ్రంథాలయ ప్రేమికులు, సాహితీవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# పులివెందుల టిడిపి పార్టీలో మరోసారి భగ్గుమన్న వర్గ విభేదాలు

**కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎదుటే ఎమ్మెల్సీపై దాడికి యత్నం - రాంగోపాల్ రెడ్డిపై పార్ధ సారధి రెడ్డి వర్గం దాడి**


**విస్తృత స్థాయి సమావేశంలో పాత కక్షలే కారణమా? - ఒక్కసారిగా సమావేశం రసాభాసగా**





**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ లోని శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పులివెందుల నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సవితతో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బిటెక్ రవి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఇతర టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించగా పులివెందుల నియోజకవర్గంలోని కూటమి టిడిపి నాయకుల మధ్య విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డిపై పార్ధ సారధి రెడ్డి వర్గం దాడికి ప్రయత్నించారు. ఈ కార్యక్రమాల్లో భాగభాగంగ సమావేశం ప్రారంభం అవుతుండగా పార్ధ సారధి రెడ్డి సోదరుడు శేషారెడ్డి ఒక్కసారిగా రాంగోపాల్ రెడ్డి పై దాడికి పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా సమావేశం రసాభాసగా మారింది. కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ సాక్షిగా ఇరువర్గాలు బాహా బాహీకి దిగారు. రాంగోపాల్ రెడ్డి వర్గం,పార్థసారథి రెడ్డి వర్గం చాలా కాలంగా వర్గ విభేదాలు ఉన్నాయి. వేముల మండలం లో ఒక రోడ్డు విషయమై ఘర్షణ జరగగా ఆ ఘర్షణలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వర్గీలకే రోడ్డు పని ఇవ్వడంతో వర్గ విభేదాలు నెలకొన్నాయి. ఈరోజు జరిగిన ఈ విభేదాలకు ఇది ఒక కారణమని చెప్పవచ్చు. జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మ, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవిలు ఇరువర్గాలను శాంతింపచేశారు. దీంతో సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది.

# ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితాతో జనసేనపార్టీ నాయకులు భేటి



**పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్** : పులివెందుల ఆర్ అండ్ బి గెస్టుహౌస్ నందు టీడీపీ-జనసేన పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితా ని పులివెందుల నియోజకవర్గం జనసేన ఇంచార్జి డి ఆర్ హరీష్ మరియు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ప్రసాద్, యువరాజు అన్ని మండల నాయకులు కలసి నామినేట్ పదవుల గురించి, పార్టీ కార్యచరణ గురించి చర్చించడం జరిగింది.అనంతరం బొకే శాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేంపల్లి నుండి శ్యామ్, దేవా,మళ్ళీ,రాజు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం తెలుగు గంగ బస్సాపురం గ్రామానికి చెందిన కొక్కు వెంకటేష్ కుమారుడు కోక్కు శ్రీకాంత్ (22)యువకుడు టు వీలర్ మోటార్ బైక్ స్కూటీ లో తన పని నిమిత్తం కడపకు వెళ్లి తిరిగి స్వగ్రామమైన బ్రహ్మంగారిమఠం వస్తుండగా మైదుకూరు మండలం వనిపెంట గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం అతను ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టడంతో ఆ యువకునికి తలకు తీవ్ర గాయాలతో రక్తస్రావం జరిగింది విషయాన్ని స్థానికులు గమనించి 108 వాహనం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు అతనిపరిస్థితి విషమంచడంతో అక్కడి నుండి కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్యంలోని నంద్యాల జిల్లా ఎడమడక వద్ద టోల్ గేట్ వెళ్లాక మృతి చెందినట్లుగా సమాచారం తెలిసింది అక్కడి నుండి తిరిగి ప్రొద్దుటూరు ప్రభుత్వ పోస్టుమార్టం తరలించారు కుటుంబ సభ్యులు అందించిన వివరాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం కే.బసాపురం గ్రామానికి చెందిన కొక్కు వెంకటేష్ కు నలుగురు సంతానం ముగ్గురు అమ్మాయిలు ఒక అబ్బాయి.కుమారుడు కడప తన అక్క దగ్గరకు బ్రహ్మంగారిమఠం నుండి వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగినట్లుగా సమాచారం తెలిసింది కుమారుని మరణ వార్త విని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులలో విషయ చాయలు అమలుకున్నాయి.

# వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మంచినీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..!

**మున్సిపల్ కమిషనర్ నరసింహనాయుడు**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పురపాలక కార్యాలయం సభా భవనం నందు వార్డ్ అమెనీటిస్ సెక్రెటరీస్ మరియు వార్డ్ శానిటేషన్ సెక్రెటరీ మరియు నీటి సరఫరా చేయు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని సిబ్బంది అప్రమత్రంగా ఉండాలని సిబ్బందిని కోరారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా వాటర్ లీకేజీలు లేకుండా చూడటంతో పాటు నీరు ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు.నీటి సరఫరా చేయి సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. వాటర్ శాంపిల్స్ తీసి క్లోరిన్ టెస్ట్ లు చేసినప్పుడు మరియు ట్యాంక్ లు శుభ్రంచేసినప్పుడు ఎప్పటికప్పుడు రికార్డు నందు నమోదు చేయాలన్నారు.మునిసిపాలిటీ వాటర్ ట్యాంక్ లు ప్రతి 15 రోజులలో ఒక సారి శుభ్రం చేస్తూ నాణ్యమైన క్లోరినేషన్ వాటర్ ను అందజేయవలెన్నారు. నీరు సరఫరా చేయు సిబ్బంది నిత్యం తిరుగుతూ కుళాయిల దగ్గర పైప్ జాయింట్ల దగ్గర నీరు లీకేజీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు కూడా అవగాహన కల్పించి నీరు వృధా కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అక్రమ కుళాయిలు అన్నీ కూడా వెంటనే రెగ్యులర్ చేయించాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘం నందు ప్లాస్టిక్ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నం 247 తేదీ 04/04/2025 ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను ఏప్రిల్30 , 2025లోపు చెల్లించినచో 5% ఆస్తిపన్నులో రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ అవకాశం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమీక్షా సమావేశంకు మునిసిపల్ కమీషనర్ తో పాటు డీఈఈ సుమన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ వార్డ్ అమెనీటిస్ సెక్రెటరీస్ మరియు వార్డ్ శానిటేషన్ సెక్రెటరీలు హాజరయ్యారు.

# నేడు కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పొందుపర్చిన అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరిం చారు. కావున కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది హాజరు కావాలని సూచించారు.

# రైతును ముంచిన పురుగుల మందులు




ఖాజీపేట మేజర్ న్యూస్ : ఆరుగాలం శ్రమిస్తూ ఎండకు ఎండుతూ వానకి తడుస్తూ చలికి వణుకుతూ కాలమేదైనా కష్టం చేయడం తప్ప మరో వ్యాపకం లేని రైతు ప్రస్తుత కాలంలో పంట దిగుబడి సరిగా లేక ఒకవేళ దిగుబడి ఉన్నా గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నాడు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సైతం వ్యవసాయాన్ని వదలని రైతు నెత్తిన నకిలీ మందుల దెబ్బ శరాఘాతంలా తగులుతోంది . ఖాజీపేట మండలం ఏటూరు గ్రామంలో నకిలీమందుల దెబ్బకి ఓ పేద రైతు విలవిల లాడుతున్నాడు. వివరాల్లోకి వెళితే ఏటూరు గ్రామానికి చెందిన ఊసళ్ళ వీరభద్ర అనే రైతు తనకున్న ఒకటిన్నర ఎకరా పొలంలో పెసర పంటని సాగు చేశాడు. పంట కి కాయలు బాగా వచ్చి పెరుగుతున్న దశలో పురుగు వచ్చింది. ఈ పురుగును నివారించేందుకు ప్రొద్దుటూరు పట్టణంలోని భారత్ సీడ్ ఏజెన్సీస్ దగ్గరకి వెళ్ళి పురుగు నివారణ మందులు అడిగాడు. దుకాణదారుడు అటుల్ సంస్థకి చెందిన క్లోరిస్ అరలీటరుని గరుడ సంస్థకి చెందిన జాన్నీ 200 మిల్లీలీటర్ల మందుని ఇచ్చి పిచికారీ చేయమన్నాడు. రైతు వీరభద్ర సోమవారం ఉదయం ఏడు గంటల సమయంలో మందుని తన ఒకటిన్నర ఎకరాకు పిచికారీ చేశాడు. తొమ్మిది గంటలకంతా రైతు తన పంట పొలం రంగు మారింది . మధ్యాహ్నం లోపల పంట మొత్తం ఎండిపోయింది . వెంటనే రైతు ప్రొద్దుటూరు లోని దుకాణాదారునికి, గ్రామ రైతుభరోస కేంద్రం లోని అధికారికి మండల వ్యవసాయ అధికారిని నాగార్చులకు సమాచారం అందించాడు. మంగళవారం నాడు మండల ఏఓ నాగార్చుల , తెదేపా నేత మాజీ ఉప మండలాధ్యక్షులు బొగ్గుల చంద్ర ఓబుల రెడ్డి మరియు పురుగుమందుల కంపెనీ ప్రతినిధులు పంట చేనుని పరిశీలించారు. పురుగుమందుల ప్రభావమో లేక దుకాణాదారుడు ఇచ్చిన మందు అధిక మోతాధో తెలియట్లేదు కానీ పేద రైతుకి దాదాపు లక్షరూపాయల మేర నష్టం జరిగింది. రైతే రాజు రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది అన్నవి కేవలం నినాదాలుగా మారుతున్నాయి 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో రైతు పరిస్థితి నాటి నాటికి దిగజారుతోంది అన్నది కాదనలేని నిజం. ఇందుకు మూల కారణాలు ఏమిటి? ఇందుకు బాధ్యులు ఎవరు ? పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నకిలీ మందులు నకిలీ విత్తనాల సంస్థల దా ? లేక అలసత్వం వహిస్తున్న అధికారులదా ? రైతుని పట్టించుకోని ప్రభుత్వాలదా ? కొన్నిచోట్ల కొంతమంది అధికారులు నకిలీ విత్తనాల సంస్థలని నకిలీ మందుల సంస్థలని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ తిరిగి అదే యాజమాన్యం అవే మందులను అవే విత్తనాలను పేర్లు మార్చి తిరిగి మార్కెట్లోకి తీసుకొని వస్తుండడం దేనికి సంకేతం. ఇలాంటి యాజమాన్యాలపై సంస్థలపై కఠిన చర్యలు ఉండవా ? ప్రభుత్వమే వీటన్నిటికీ పరిష్కార మార్గం కనుగొనాలి. రైతు తమ పిల్లల్ని వ్యవసాయ రంగం వైపుకి కాకుండా వేరే రంగాల్లో ఉపాధి వెతుక్కోమని పంపిస్తుండడం బాధాకరం. అన్నం కోసం మనం ఎదురు చూసే రోజు వస్తే తప్ప మనకి రైతు విలువ తెలియదు అన్నది మాత్రం నిజం. ఈ సంఘటనపై వ్యవసాయ శాఖ అధికారి నాగార్చాలను వివరణ అడగగా కంపెనీ ప్రతినిధులతో చర్చించామని బుధవారం నాడు కంపెనీ ప్రతినిధులు వేరే పొలంలో ఇవే మందులను పిచికారి చేస్తారని అక్కడ కూడా పంట నష్టం జరిగితే అప్పుడు పూర్తి బాధ్యత కంపెనీదే అవుతుందని అన్నారు ఏది ఏమైనా నష్టపోయిన పేద రైతుని ఆదుకోవాల్సిందిగా మాజీ ఉప మండల అధ్యక్షుడు తెదేపా నేత బొగ్గుల చంద్రబాబు రెడ్డి అధికారులని కంపెనీ ప్రతినిధులని కోరారు.




# అమరావతికి ఎపిజిబి ప్రధాన కార్యాలయం తరలింపు దుర్మార్గం

## రాయలసీమ ఆకాంక్షల పౌరవేదిక కోఆర్డినేటర్ రఘునాథరెడ్డి



కడప సిటీ మేజర్ న్యూస్ రాయలసీమ ప్రయోజనాలను బలిపెట్టి, 2025 మే 1 నుండి రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేస్తూ, దాని ప్రధాన కార్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 7 న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమని రాయలసీమ ఆకాంక్షల పౌర వేదిక కోఆర్డినేటర్ అలవలపాటి రఘునాథరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ వ్యాప్తంగా వివిధ వర్గాలు, తరగతులు పాల్గొన్న ఆందోళనలు కాదని వెలువడ్డ ఈ నోటిఫికేషన్ వెనుక స్పాన్సర్ బ్యాంకుల లాబీ యింగ్, రాష్ట్ర ప్రభుత్వం యొక్క అన్యాయమైన సిఫారసు, కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతారహితమైన నిర్ణయం ఉన్నాయని అన్నారు. తాజాగా, కర్ణాటకలో రెండు గ్రామీణ బ్యాంకులు విలీనం అయ్యాయని, పెద్ద బ్యాంకు అయిన కర్ణాటక గ్రామీణ బ్యాంకు కేంద్ర మైన బళ్లారిలో రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. కానీ ఇదే సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఎందుకు పాటించలేదని ఆయన ప్రశ్నించారు. విస్తృతి, వనరులు, వ్యాపారం, సేవలు, టెక్నాలజీ, విజయాలు – ఇలా అన్ని అంశాల్లో ఏపీజీబీ జాతీయ స్థాయి రికార్డులు సాధించిందని అన్నారు. కానీ, ఏపీజీబీ ఉన్న కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయకుండా అమరావతిలో చేయాలని నిర్ణయించడం స్వార్థపరశక్తుల విజయమని అన్నారు. రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం రాష్ట్ర రాజధాని లోనో, రాష్ట్రం నడిబొడ్డునో ఉండాలన్న నిబంధన కూడా ఏదీ లేదన్నారు. అరుణాచల్ ప్రదేశ్, కేరళ, మహా రాష్ట్ర, పంజాబ్‌లలో, తాజాగా కర్ణాటకలో రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాలు ఆ రాష్ట్రాల రాజధానుల్లో కానీ, నడిబొడ్డున కానీ లేవని ఆయన ఉదహరించారు. 18 సంవత్సరాల ఏపీజీబీ విజయాలు ఈరోజు అడవిగాచిన వెన్నెలగా మారిపోతున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని పోగొట్టుకున్న అనుభవం నుంచి రాయలసీమ తగిన గుణపాఠం నేర్చుకుంటుందని, అన్ని విషయాల్లో తన భవిష్యత్తు గమనాన్ని నిర్ణయించుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.




# ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా వద్ది బాలుడు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా టిడిపి నాయకుడు, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు త్వరలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రకటించారు. మంగళవారం కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జరిగిన ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం వద్ది బాలుడును మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, టిడిపి నాయకులు బద్వేలు శ్రీనివాసులు రెడ్డి లకు మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య భారీ గజమాలవేసి సన్మానించారు.

# ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## ఏఐటీయూసీ జిల్లా నాయకులు చంద్రశేఖర్ డిమాండ్



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ రాష్ట్రంలో గత 19 సంవత్స రాల క్రితం ఎలాంటి విద్యార్హత, వయసుతో సంబంధం లేకుండా ఆశా లుగా నియమించబడి గ్రామాలలో, పట్టణాలలో గర్భవతులకు, బాలింతలకు, నవజాతా శిశువులకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఎలాంటి వేతనాల పెంపుగాని, సెలవులుగాని, ఉద్యోగ భద్రతగాని, ఇఎస్ఐ, పిఎఫ్. సౌకర్యంగాని, కనీసం కార్మికులుగా గుర్తింపుగాని లేకుండా పని చేస్తున్నారని ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీల జీవోలను విడుదలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి చంద్రశేఖర్ ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే కల్పనా డిమాండ్ చేశారు మంగళ వారం స్థానిక పెండ్లిమర్రి పీహెచ్‌సి. నందు ఆశాడే సందర్భంగా మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోనికి క్షేత్రస్థాయిలో తీసుకొపోయి ప్రజలకు చేరవేయటంలో విశేషమైన కృషి చేస్తున్నారనీ రోజు రోజుకు ఆశాలకు పనిభారం పెరుగుతుంది తప్ప అశాల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయ ని 14 యాప్లు, 26 పనులు నిర్వహించాలని, 5జి సీమ్ సెల్ఫోన్ ఇవ్వకుండా 2జి సిమ్ సెల్ఫోన్ ఇచ్చి విధులు నిర్వహించాలని సంబంధంలేని ఎన్‌సిడిసిడి. సర్వే చేయాలని లేనియెడల వేతనాలు ఇచ్చేదిలేదని ఆశాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని రాష్ట్రంలో కరోనా–19 కష్టకాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేసిన ఆశా లకు కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అలవెన్స్ రూ.6000 ఇప్పటివరకు ఇవ్వ లేదనీ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగా నికి భద్రత, సామాజిక భద్రత కల్పించాలని సంవత్సరాలుగా ఆందో ళన చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు రిటైర్మెంట్ వయసు 62 సం।।ఎలకు పెంచడం, 180 రోజులు మెటర్నటీ శెలవులు, గ్రాడ్యుటీ లక్ష 50 వేలు రూపాయలు ప్రకటించడం జరిగి నది. తక్షణం ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ సీనియర్ నాయకులు పార్వతీ చంద్రావతీ నాగరత్న సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు

# నీటి పరిశుద్ధ కర్మాగారాన్ని పరిశీలించిన జె.డి. శారదమ్మ




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ వేయి నూతుల కోన లో ఏర్పాటు చేస్తున్న నీటి పరిశుద్ధ కర్మాగారాన్ని మంగళవారం నాడు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శారదమ్మ,, డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య పంచాయతీ సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా మూగ జీవాలకు ఈ నీటి పరిశుద్ధ కర్మాగారాన్ని ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకున్న నేపథ్యంలో మెట్ట ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని మూగ జీవాలకు నీటి అవసరాలు తీర్చేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల మొత్తం మీద 18 నీటి పరిశుద్ధ కర్మాగారాలు మంజూరయ్యాయని ఇవన్నీ ఈనెల 10,వ తేదీ లోపు పూర్తవుతాయని, నీటి కుంటలను కూడా ఏర్పాటు చేసి భూగర్భ జలాలను ఒడిసి పట్టే విధంగా అన్ని పంచాయితీలలో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.. కార్యక్రమంలో ఆమె వెంట పెండ్లిమర్రి పశు వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు

# వేంపల్లెలో అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



వేంపల్లె మేజర్ న్యూస్: వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రామ పట్టాభిషేకం, పుష్పయాగం అంగరంగ వైభవంగా నిర్వ హించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్ర శేఖర్ తెలిపారు. ఉదయం శ్రీ సీతారాముల వారికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృ త్వంలో అభిషేకం,అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పట్టాభిషేక శాంతి హెూమం, పూర్ణాహుతి తదితర హెూమాలు నిర్వహించామన్నారు. అనంతరం రాత్రి శాశ్వత ఉభయదారులు కీ.శే.పోలేపల్లె సుబ్బారాయుడు కుటుంబ సభ్యులచే శ్రీ సీతారాముల పుష్పయాగం పట్టాభిషేకం వేద మంత్రోచ్చరణతో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభ వంగా నిర్వహించామని తెలిపారు. కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 16 రకాల పుష్పా లను ఆర్యవైశ్య మహిళలు తాళమేలాలతో తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. మహిళలు హారతులు పట్టారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని శ్రీ రామ పట్టాభిషేకాన్ని తిలకిం చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, శ్రీ వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడు కామిశెట్టి సతీష్‌కుమార్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షు రాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజనసంఘం, శ్రీవాసవి కళ్యాణ మండపం,అవోపా,ఆర్యవైశ్య మహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలను పాటించండి

## అతి వేగం ప్రమాదకరం : ఎస్ ఐ విద్యాసాగర్



కమలాపురం మేజర్ న్యూస్ ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధన లు పాటించాలని కమలాపురం ఎస్ ఐ,విద్యాసాగర్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై, విద్యాసాగర్ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. ప్రయా ణికులను ఎక్కించుకునేటప్పుడు,దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించ వద్దాన్నారు. ద్విచక్ర వాహనదారుడు. హెల్మెట్ ధరించాలని తెలిపారు ఎక్కువ ప్రమాదాలు బైకుల వెళ్ళినప్పుడు జరుగుతున్నాయని ఇందులో అధికంగా మరణాలు సంభవిస్తున్నా యన్నారు అందుకు కారణం హెల్మెంట్ ధరించకపోవడమే నని హెల్మెట్ ధరిస్తే చిన్న కాయలతో బయటపడవచ్చు అన్నారు మనం ఎంత జాగ్రత్తగా వెళ్ళినా ఇతరులు అదే జాగ్రత్తగా రారని ద్విచక్ర వాహనం వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు ప్రమాదంలో ఏదయినా జరగనిది జరిగితే మొదటగా బాధపడేది మీ కుటుంబ సభ్యులే అని మీ తల్లిదండ్రులను భార్య పిల్లలను దృష్టిలో పెట్టుకొని హెల్మెట్ ధరించాలని వారికి సూచించారు అదేవిధంగా ఆటో డ్రైవర్లు మద్యం తాగి ఆటో నడపరాదన్నారు మీ తోటి ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానం చేర్చేందుకు ఆటో నడపాలని డ్రైవర్ పక్కలో ప్రయాణికులు లేకుండా చూసుకోవాలని తెలిపారు ఆటోలను అడ్డ దిడ్డంగా ఉంచరాదని క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలన్నారు ప్రస్తుతం ఆటో డ్రైవర్లు బస్సులకు అడ్డంగా పోతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అలా ఎవరైనా చేసినట్లు గమనిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ వెహికల్ రికార్డ్స్ ను డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని తెలిపారు, రోడ్డు భద్రత నియమాలని తెలిపారు.

# ప్రతి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తా

## ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల జగన్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ప్రతి కార్యకర్తను ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకొని సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రతి కార్యకర్తకు తోడుగా అండగా నిలుస్తానని ఏ సమస్య తలెత్తిన వైకాపా పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులకు ఎన్ని ఇబ్బందులు పెడు తున్నా ఎవరు అధైర్పడవద్దు అండగా ఉంటూ ప్రతి ఒక్కరిని కాపాడు కుంటామని, కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలలు గడిచిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయిందని రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఏర్పడు తోందని, గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను 100% పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, రాబోవు రోజులలో వైకాపా అధికారంలోకి తప్పకుండా వస్తుందని ప్రతి ఒక్కరికి మంచి రోజులు వస్తాయని కార్యకర్తల్లో భరోసా నింపుతూ వారి కష్టనష్టాలు అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలోని ద్వారకానగర్, ఆచార్యకాలనీ, శ్రీనివాసపురం, కాల్వకట్ట ప్రాంతాలకు చెందిన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం నందు న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలను మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పోటీల నిర్వహణ వలన ప్రజలంతా ఆనందంగా గడపడంతో పాటు రైతన్నలకు ఆర్థిక సహకారం అందుతుందన్నారు.

**బండలాగుడు పోటీలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య**

గోపవరం పంచాయితీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామాస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీరామనవమి పర్వదినం అనంతరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఎద్దుల బండలాగుడు ఫోటిల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, తేదీపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, వారి కుమారుడు యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరి వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి సర్వే చేయాలి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా మలేరియా అధికారిని మనోరమ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పరిశీలించి ఆరోగ్య కార్యకర్తల యాక్టివ్ సర్వే లెన్స్ ఇన్పు చేసి, రక్త పూతల స్లైడ్స్ ప్రతిరోజు ల్యాబ్ కు పంపాలన్నారు. పంపిన ప్రతి నమూనాను రికార్డులలో భద్రపరచాలని, అసంక్రమిత వ్యాధుల సర్వేలో అనుమానిత క్యాన్సర్ వ్యాధులను గుర్తించాలని, వ్యాధిని గుర్తించిన ప్రతి ఒక్క కేసును రిమ్స్ వార్డుకు పంపించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని సర్వే చేయించాలని సిబ్బందికి సూచించారు. ఓఆర్ఎస్ కార్నర్ను పరిశీలించి వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, మలేరియా యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నాగముని రెడ్డి, సూపర్వైజర్ సుభద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రీన్ అంబాసిడర్లకు ఘన వ్యర్థాలపై శిక్షణ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: మైలవరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు గ్రీన్ అంబాసిడర్లకు ఘన వ్యర్థాల నిర్వహణపై స్థానిక శిక్షణ కేంద్రం వేపరాల నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునకు డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి తిమ్మక్క,ఎంపీడీవో రామచంద్రారెడ్డి,వేపరాల సర్పంచ్ పల్లా శ్రీదేవి, పంచా యతీ కార్యదర్శి మాధవరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో పచ్చ దనము పరిశుభ్రతకు త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి. భూమిపై ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు వేసి భూ శక్తిని నష్టం జరుగుతున్నది. ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలు ప్రజలకు వివరిం చాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో వానపాముల గురించి వర్మీ కంపోస్ట్ తయారీ గురించి వర్మి వల్ల వచ్చే ఉపయోగాల గురించి ప్రజలకు రైతులకు తెలియజేయవలెను అని ఎంపీడీవో అన్నారు.

# శ్వాస మీద ధ్యాసతో మేధా సంపత్తి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శ్వాస మీద ధ్యాసతో మేధా సంపత్తి వృద్ధి చెందుతుందని చాపాడు మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ , వి.వంశీ కృష్ణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ధ్యానర్షి కంచి రఘురాం, తిరుపతి ఆధ్యాత్మికత సొసైటీ మార్గదర్శకత్వంలో 108 తరగతుల నిర్వహణలో భాగంగా చాపాడు మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వి.వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శ్వాస మీద ధ్యాస అనే కార్యక్రమం డాక్టర్ బి సిద్దేశ్వర రావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. మనిషి ప్రపంచాన్ని జయించాలనుకుంటున్నాడని, కానీ తనను తాను జయించలేక పోతున్నాడుని, మనిషి ఇతరులను బాగు చేయాలనుకుంటున్నాడని, కానీ, తనను తాను బాగు చేసుకోలేని వెర్రిబాగులవాడవుతున్నా డన్నారు. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు విశ్వదాభిరామ వినురవేమ ..కనుక మానవుడు శ్వాస మీద ధ్యాస పెడితే తనను తానూ జయించి, అనుకున్న ధ్యేయాన్ని సులువుగా సాధించగలరని , అలాగే విద్యార్థులు జ్ఞాపక శక్తిని, మేధా సంపత్తిని పెంచుకొని పరీక్షల లో ఉతీర్ణులై ఇంటర్వ్యూలు సులుగా అధికమించి జీవితంలో ఎన్నో ఉన్నతశిఖరాలు అధిరోహించచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సిద్దేశ్వర రావు, హెచ్వోడిలు రామ మోహన్ రెడ్డి, నరసింహ స్వామి, సుకుమార్ రెడ్డి, ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ ఎం.రజనీకాంత్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఉపసంహరించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివ కుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లకు ఉజ్వల పథకం లబ్దిదారులకు 50 రూపాయలు పెంపు దారుణం అన్నారు ఇప్పటికే దేశంలో ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిగ్యాస్ ధరను పెంచడం ప్రజల నెత్తిన బండవేయడమే అన్నారు ఇప్పటికే సామాన్య మద్దతు ప్రజలు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానంటే రీతిలో ఉన్న పరిస్థితులలో ఇప్పుడు ఈ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం మరింత భారం అయ్యే పరిస్థితి కనపడుతుంది అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత గ్యాస్ పథకం పైన కూడా భారం పడుతుంది అని కాబట్టి మించిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరుతున్నాం అన్నారు. రాష్ట్రంలోని కుటుంబ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంలో ఉన్న పెరిగిన ధరలపై కనీసం మాటలను మాట్లాడకపోవడం దేనికి నిదర్శనం అన్నారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజలపై భారాలు పడకుండా తగ్గించే విధంగా ధరను ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కొనిరెడ్డి సర్పంచ్ అయ్యేందుకు సహకరించింది రాచమల్లే




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కొనిరెడ్డి సర్పంచ్ అయ్యేందుకు సహకరించింది రాచమల్లే అని కొత్తపల్లి వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి చిరకాల స్వప్నం సర్పంచ్ పదవి అని, దాని కోసం రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, మరో వ్యక్తి ఎంతో కృషి చేసిన మరిచారా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో గెలుపోటములు సర్వసాధారణమని, శివచంద్రా ెండ్డి భార్య కూడా వార్డ్ మెంబర్గా ఓడిపోయిందన్నారు. సర్పంచ్గా వుండి వార్డ్ మెంబర్స్ను పట్టించుకోని శివచంద్రా ెండ్డి, వారిని రాచమల్లు కొనుగోలు చేశారనడం సరికాద న్నారు. గడిచిన ఎన్నికలలో కొత్తపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కి కొనిరెడ్డి వలనే మెజారిటీ తగ్గిందని, ఆ మాత్రం ఓట్లు కూడా సినీహబ్ రాజేశ్వరరెడ్డి వలనే వచ్చాయన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో కొనిరెడ్డి బలం ఏమిటో తేలనుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పదే పదే చెబుతున్న వార్డ్ మెంబర్ గెలుపు ఆయనకు వైసీపీలోనే వచ్చిందని, రాచమల్లు దౌర్జన్యం చేశారంటున్న కొనిరెడ్డి ఆయన దౌర్జన్యం చేసి వుంటే మీకు 50 ఓట్లు మెజారిటీ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. అనంతరం గోపవరం పంచాయతీ మాజీ ఉప సర్పంచి బీరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ 2021 లో జరిగిన గోపవరం పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ తో పాటు 19 వార్డ్ మెంబర్లను వైసీపీ గెలిచిందని, ఆ సమయంలో తనకు, మండ్ల కొండయ్య కోడలు మండ్ల రమాదేవి కి ఉప సర్పంచి పదవి రెండున్నర సంవత్సరాలని అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు తీర్మానిం చారని, ఆయన మాట ప్రకారం తాను తొలి రెండున్నర సంవత్సరాల తర్వాత రాజీనామా చేయగా, మండ్ల రమాదేవి ఉప సర్పంచి అయ్యారని, కానీ అప్పటికి ఎన్నికల నోటిఫికేషన్ రాలేదని, ప్రస్తుతం వచ్చే సమయానికి కొండయ్య తమకు ఆ పదవి పై ఆసక్తి లేదని తెలిపి వారికి రావాల్సిన మొత్తం తీసుకున్నారని వివరించారు. దీనిపై అవాస్తవాలు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం పంచాయతీ వార్డ్ మెంబర్ వెంకటేశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

# ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

## డిసిసి అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్




కడప మేజర్ న్యూస్ గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం సోమవారం పెంచినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తీవ్రంగా వ్యతిరేకించారు. సామాన్య ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె మాట్లా డుతూ, 14.2 కిలోల గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.50 మేర పెంచడం వల్ల సామాన్య వినియోగదారులు,ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు ఆర్థిక భారం పడుతుందని మరియు లీటర్ పెట్రోల్, డీజిల్ పై రూ. 2 చొప్పున పెంచిన ఎక్సైజ్ సుంకం వలన సమాజంలోని పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని తక్షణమే పెంచిన ఎక్సేసంకాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 15 నెలల్లో ఇది 9వ సారి ధరల పెంపు జరిగిందని అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 41 శాతం తగ్గినప్పటికీ ఆ లాభాలను ప్రజలకు అందించకుండా కేంద్ర ప్రభుత్వం బీద, మధ్యతరగతి ప్రజలపై భారాన్ని మోపుతుందన్నారు. ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక భారం నుంచి ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే, కడప జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాలను తీవ్రంగా ముమ్మరం చేస్తుందని ఆమె హెచ్చరించారు.

# అకారణంగా సూపరింటెండెంట్‌ను తొలగించడం సరికాదు : సిఐటియు

కడప మేజర్ న్యూస్ జమ్మలమడుగు క్యాంబెల్ హాస్పిటల్లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ అగస్టిన్ రాజును అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మెడికల్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వెంకట సుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జమ్మలమడుగు ప్రాంతంలో పేదలకు తక్కువ ధరలకు వైద్యం అందించడంలో సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టిన్ రాజు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రోజు రోజు హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ,ఎక్కువ సంఖ్యలో కార్మికులను తీసుకుం టున్న అలాంటి సూపర్ డెంట్ ను తొలగించిడం సరైనది కాదని తెలిపారు. సమస్యల మీద వివరణ తీసుకోవచ్చు, లేదా నోటీసు ఇవ్వచ్చు, కాని ఇవి ఏమి చేయకుండా అర్ధాంతరంగా తొలగించడం సరైనది కాదని తెలిపారు.బిషప్ గారు చెప్పింటే చేశామని చెప్పడం లేబర్ చట్టానికి వ్యతిరేకమని తెలిపారు. కనుక అకారణంగా తొలగించిన సూపర్ డెంట్ ను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

# 10న ఉచిత మెగా వైద్య శిబిరం

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్.మండలంలోని నంది మండలం గ్రామంలో ఈనెల 10వ తేదీన ఆర్ఎం.పి చిన్నా ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రమోద స్త్రీ వ్యాధులు, సంతాన సాఫల్య ఉచిత మెగా వైద్య శిబిరాన్ని 10, తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.,గంట వరకు మాతృశ్రీ ఐ.వి.ఎఫ్. క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రమోద తెలిపారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అన్ని వ్యాధులకు ఉచితంగా చూస్తామని, సంతానం లేక బాధపడుతున్న దంపతులకు కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమన్నారు... శిబిరానికి వచ్చేవారు తమ వెంట ఏవైనా పాత రిపోర్టులు ఉంటే తీసుకురావాలని శిబిరానికి వచ్చిన వారికి 30 రోజుల వరకు మాతృశ్రీ ఐ.వి.ఎఫ్. క్లినిక్ లో ఉచిత ఓ.పి సౌకర్యం ఉంటుందని, వారికి అవసరమైన మందులను ఉచితంగా ఇస్తామని, కావున మహిళలు, గర్భవతులు, సంతానం లేని దంపతులు నంది మండలం గ్రామ పరిసర ప్రాంతాలలోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆమె తెలిపారు. అలాగే ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9505046850, 9959227732 అనే నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు... ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో ఉండాలని, మా వంతు బాధ్యతగా వైద్య శిబిరాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సేవా భావంతో ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# పోషకాల గని..వాటర్ మిలన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వేసవి కాలం వచ్చిందంటే చాలు, పుచ్చకాయలు అమ్మకానికి సిద్ధంగా ఉంటాయి. పుచ్చకాయ, శరీరా నికి ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి కావలసినన్ని విటమిన్లు అందిం చడంతో పాటు పుచ్చకాయ అత్యంత సులువుగా జీర్ణమవుతుంది. పసిపిల్లల నుంచి వృద్ధుల దాకా పుచ్చకాయలను అందరూ ఇష్టంగా తింటారు. దీనిలో మూడింట ఒక వంతు క్యాలరీలు మాత్రమే ఉండడం వల్ల శరీరం బరువు పెరిగే అవకాశం లేదు. ఒకవిధంగా పోషకాల గని ఇది. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉండ డం వల్ల వేసవిలో ఇది శరీరానికి కావాల్సిన చల్లదనాన్ని ఇస్తుంది. దాహార్తి నుంచి రక్షిస్తుంది. 21 శాతం సి-విటమిన్, 18 శాతం ఏ-విటమిన్, 5 తంపొటాషియంతో పాటు బి- 1, బి-5, బి-6 విటమిన్లు 3 శాతం దాకా ఉంటాయి. దీనిలో క్యాల్షియం నిల్వలు కూడా పుచ్చకాయలో వ్యాధి నిరోధక శక్తినీ, గుండె ఆరోగ్యాన్నీ, కంటి, చర్మం ఆరోగ్యాన్నీపరిరక్షించేకె రొట నాయిడ్లుంటాయి. శ్వాసకోశాలను ఆరోగ్యంగా ఉంచడం తో పాటు, కేన్సర్ నిరోధకంగా పనిచేసే బీటా కెరోటిన్లు కూడా అవసరమైన మోతా దులో ఉంటాయి. దీనిలోని లైకోసిన్ చెడు కొలెస్ట్రాల్ తగ్గించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తనాళాలు గట్టి పడి, బిగుసుకు పోకుండా కూడా కాపాడుతుంది. మెదడును శక్తివంతంగా మార్చడం ద్వారా మతి మరుపును కలిగించే అల్జీమర్ వ్యాధిని నిరోధిస్తుంది. ఇందులోని సిట్రు లిన్ లైంగిక శక్తిని పెంచు తుంది. వృద్ధాప్యం లోవచ్చే కంటి సమస్యలను కూడా నివారిస్తుంది. దీనిలో కుకుర్ బిటాసిన్- ఇ శరీరంలో వాపులు రాకుండా నివారిస్తుంది. వాటర్ మిలన్లోని సిట్రులిన్ శరీరం లో నైట్రిక్ ఆక్సైడ్ నిల్వలను పెంచుతుంది. ఇది రక్తనాళాలను విశాలం చేయడం ద్వారా రక్త పోటును తగ్గిస్తుంది. ఇందు లోని మెగ్నీషియం, పొటాషి యం గుండె ఆరోగ్యానికి తోడ్పడ తా యి. దీని లో సమృద్ధిగా లభించే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో తిరుగాడే హానికారక ఫ్రీర్యాడి కల్స అణచి వేయడం ద్వారా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. విటమిన్-ఏ సరిపడా ఉండడం వల్ల ఇది చర్మం, కేశ సంర క్షణలో బాగా తోడ్పడుతుంది. ఎండా కాలం జుత్తుకు కావాల్సిన తేమను అందిస్తుం ది. పీచు పదార్థం ఎక్కువగా ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచు తుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# చిన్నారి గుండెకు రంధ్రం.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



తొండూరు మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం పగుడూరు గ్రామానికి చెందిన ఓబయ్య, గంగాదేవి దంపతుల కుమారుడు మహిధర్ కి గుండెకు ఒక రంధ్రం ఉందని, దానికి సర్జరీ చేయాలని డాక్టర్లు చెప్పారని తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికే స్తోమతకు మించి రూ.15లక్షల వరకు ఖర్చు చేశామని, జీవితాతం చిన్నారి మందులతోనే ఉండాలని డాక్టర్లు చెప్పారని వాపోయారు. ప్రభుత్వం, దాతలు ముందుకు వచ్చి తమకు సహాయం అందించాలని వారు వేడుకుంటున్నారు.

# దస్తగిరి స్వామి గ్యార్మి ఉరుసు మహొత్సవం

## 11వ తేదీన బండలాగుడు పోటీలు



దువ్వూరు మేజర్ న్యూస్ దువ్వూరు మండలంలోని చిన్నసింగన పల్లె గ్రామ పంచాయతీలోని యల్లాలు కొట్టాలు గ్రామంలో ఈనెల 10వ తేదీ గురువారం, 11వ తేదీ శుక్రవారం రెండు రోజులు దస్తగిరి స్వామి జెండా మహొత్సవం నిర్వ హించనున్నట్లు రాష్ట్ర నూర్‌భాష కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ నోస్సం పెద్దదస్తగిరి తెలిపారు. మంగళవారం దువ్వూరులో మాజీ సర్పంచ్ పెద్దదస్తగిరి మాట్లాడుతూ గురువారం, శుక్రవారం యల్లాలు కొట్టలు గ్రామమునందు శ్రీ శ్రీ శ్రీ దస్తగిరి స్వామి జెండా పండుగ మహొత్సవం నిర్వహిం చబడునని అన్నారు. ఈ పండుగ సందర్భంగా శుక్రవారంనాడు బండలాగుడు పోటీలు నిర్వహించబడునని అన్నారు. గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి 40 వేలు, రెండవ బహుమతి 30వేలు, మూడవ బహుమతి 20వేలు, నాలుగో బహుమతి 10 వెలు, ఐదవ బహుమతి 5వేలు ప్రకటించారు. శుక్రవారం ఉదయం నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని పెద్ద దస్తగిరి తెలిపారు. శుక్రవారం రాత్రికి మహిళల కోలాటం నిర్వహించబడును అని తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ పాల్గొని దస్తగిరి స్వామి గ్యార్మీ పండుగను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

# దోమల నియంత్రణ... మనందరి బాధ్యత

## వైద్యాధికారి డాక్టర్: శాంతి కుమార్




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జండమాన్ వీధిలో వైద్యాధికారి డాక్టర్ : శాంతి కుమార్ ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే లార్వా సర్వే నిర్వహించి, ప్రజలకు దోమ కాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ : శాంతి కుమార్ మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధి, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చును. అని ఫ్రైడే- డ్రైడే పాటించుట వలన దోమల వృద్ధిని అరికట్టవచ్చ అని, డ్రైడే పాటించు విధానం. -మన ఇంటి లోపల బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గుడ్లు పెట్టును. -దోమ గుడ్ల నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. -లార్వా దోమగా మారక ముందే ఏడవ రోజున నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి కడిగి ఆరబెట్టవలయును, ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. -మనం సాధారణంగా ప్రతి శుక్రవారం ఇంటిని శుభ్రపరచుకుంటాం అందులో భాగంగా పైన తెలిపిన విధంగా వారమునకు ఒకసారి తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటిని శుభ్రపరిచిన లార్వాదశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. -ఇది ఖర్చులేని విధానం సులభముగా చేసుకొనవచ్చును. -ఎటువంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణం కలుషితం ఉండదు. -ఊరిలో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించిన యెడల దోమల్ని సమర్ధవంతంగా అరికట్టవచ్చని డాక్టర్ : శాంతి కుమార్ అన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమ కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని అని సిద్దయ్య అన్నారు.కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త సోమేశ్వరీ ఆశా కార్యకర్తలు మాదవి. సౌందర్య, శానిటరీ సెక్రటరీ సోమన్న మొదలగు వారు పాల్గొన్నారు

# కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

## కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత ను కోరారు. మంగళవారం పులివెందుల లో టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి , మంత్రి సవిత ఆధ్వర్యంలో శ్రీకర్ కల్యాణ మండపంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ప్రజలతో మమేకం అయ్యారు. సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేశారు. కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి మంత్రి సవితను మర్యాద పూర్వకంగా కలిశారు. వేంపల్లి మండల అభివృద్ధి పైన, జిల్లా అభివృద్ధి పైన జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి మంత్రి తో చర్చించారు. వేంపల్లె లో తాగునీటి సమస్య అధికంగా ఉందని శాస్వత పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి సవితను, బీటెక్ రవి ని కోరారు. అలాగే కడప జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వేంపల్లిలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. అలాగే జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## వేద పండితులచే మంత్రి సవితకు ఆశీర్వచనాలు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాలకు హాజరైన మంత్రికి వేద పండితులచే ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల ఆర్.ఎం.బి గెస్ట్ హౌస్‌లో బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలీ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితమ్మని, పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవిని గండి దేవస్థానం వేద పండితుల ఆశీర్వద వచనం .. అనంతరం గండి తీర్థప్రసాదాలను అందించిన గండి ఆలయం ఇవో, ఆలయ ప్రధాన అర్చకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అక్షర ధాంను, అటల్ బ్రిడ్జిని సందర్శించిన తులసి రెడ్డి





వేంపల్లె, మేజర్ న్యూస్: గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్‌లో అటల్ బ్రిడ్జిని,గాంధీ నగర్‌లో అక్షరధామ్ ను రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి మంగళవారం సందర్శించారు.అహ్మదాబాద్ మధ్యలో సబర్మతి నదీ ప్రవహిస్తుందని ,నదిపై అటల్ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించారని, ఇది చూడదగ్గ పర్యాటక ప్రదేశమని తులసి రెడ్డి అన్నారు.గుజరాత్ రాష్ట్ర రాజధాని అయిన గాంధీ నగర్‌లో 1992లో స్వామి నారాయణ అక్షర ధాం హిందూ దేవాలయంను నిర్మించారని, ఇది చూడదగ్గ ఆలయమని తులసి రెడ్డి అన్నారు.2002 సెప్టెంబర్ 24 న అక్షర ధాం పై ఉగ్రవాదులు దాడి చేయగా 33 మంది చనిపోయారు, 70 మంది గాయపడ్డారు.64 ఏళ్ల తర్వాత గుజరాత్ రాష్ట్రంలో ఏఐసీసీ సమావేశం జరుగుతోంది. 1961లో నీలం సంజీవ రెడ్డి అధ్యక్షతన భావ్ నగర్ లో ఏఐసీసీ సమావేశం జరిగింది. మళ్ళీ ఇప్పుడు అహ్మదాబాద్‌లో మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ సమావేశం జరుగుతోంది సోనియా గాంధి,రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పీసీసీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు, ఏఐసీసీ సభ్యులు దాదాపు 1500 మంది కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొంటారని తులసిరెడ్డి చెప్పారు.8వ తేదీన సిడబ్ల్యూసి సమావేశం, 9వ తేదీన ఏఐసిసి సమావేశం జరుగుతాయి. తాజా రాజకీయ పరిస్థితులు, భవిష్య సవాళ్ల, పార్టీ బలోపేతానికి, పునరుజ్జీవనానికి తీసుకోవలసిన చర్యలపై చర్చలు, తీర్మానాలు వుంటాయని తులసి రెడ్డి అన్నారు. అహ్మదాబాద్ ఏఐసీసీ సమావేశం కాంగ్రెస్ పార్టీ, దేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచి పోతుందని తులసి రెడ్డి అన్నారు.

# దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



కాశి నాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలం భారీ ఈదురు గాలులు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరిశీలించారు ఇటుకుల పాడు, సావి శెట్టిపల్లెలో పర్యటించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అక్కడ కూలిన అరటి తోటలు పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం వీచిన గాలివానకు కాశి నాయన మండలంలోని అరటి తోటలు ధ్వంసమయ్యాయి. నిండు కాపుతో ఉన్న చెట్లన్ని నేల పాలు కావడంతో రైతుల వేదన అరణ్య రోదనగా మారింది. ఇంత జరుగు తున్నా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడం మరింత బాధ కలిగేస్తుందని రైతులు వాపోయారు. గాలులు వర్షాలకు ఇటుకులపాడు పలు గ్రామాల్లో రైతులు విలవిలలాడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పర్యటించారు దెబ్బతిన్న తోటలను పరిశీలించారు వారి బాధలను ఆలకిం చారు అండగా ఉంటామని ధైర్యం నింపారు ప్రభుత్వం తరఫున పరిహారం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని రైతులలో భరోసా నింపారు. కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,సర్పంచ్ శేషయ్య, ఆదినారాయణ రెడ్డి, నాగసుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, బాలయ్య, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయినారాయణరెడ్డి గ్రామస్తులు రైతులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు ప్రతినెల రేషన్ సక్రమంగా అందాలి : ఆర్డీవో జాన్ ఎర్విన్



కమలాపురం మేజర్ న్యూస్ రేషన్ కార్డు దారులకు ప్రతి నెలా సక్రమంగా రేషన్ సరకులు అందేలా చూడాలని ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. కమలాపురం మార్కెట్ యార్డులోని గోదాంలో ఉన్న బియ్యం, చక్కెర తదితర సరకుల స్టాక్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్డుదారుని ఇంటి వద్దకు ఎన్డీయూ వాహనాల ద్వారా సరకులు పంపిణీ అయ్యేలా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. సరకులు అందలేదని ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్టాక్ పాయింట్ లో ఉన్న సరుకు రికార్డులో ఉన్న సరుకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరఫరా చేయాలన్నారు ప్రతి లబ్ధిదారునికి అన్ని రకాల సరుకులు అందే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోతిరెడ్డి రామలక్ష్మమ్మ వర్ధంతి సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదానం

వేంపల్లె, మేజర్ న్యూస్: ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి అమ్మ పోతిరెడ్డి రామలక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వేంపల్లి లోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే స్వీట్స్ పండ్లు పంచి పెట్టడం జరిగింది. కార్యక్రమంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి మరియు అతని సతీమణి పోతిరెడ్డి వరలక్ష్మి,, గుర్రంపాటి లక్ష్మణ, పోతిరెడ్డి శశిధర్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు కడపలో జరుగనున్న బిషప్ తండ్రి పట్టాభిషేకం

### విచారణ గురువు ఫాదర్ కొత్త పల్లె మనోహర్ పిలుపు



కలసపాడు మేజర్ న్యూస్: కడప మేత్రాసనానికి చెందిన గురువు అదే పీఠానికి నూతన మేత్రానులుగా ఘన.శ్రీ డా సగినాల పాల్ ప్రకాష్ తండ్రినియమింపబడిన, శుభవేళ సందర్బంగా బుదవారం కడప మేత్రాసనం డయాసిస్ కేంద్రం కడప నందు పీఠాది పతుల పట్టాభిషేక మహెూత్సవం వైభవంగా నిర్వహించనున్న సందర్భంగా కలసపాడు విచారణలోని కతోలిక విశ్వాసులు సంఘపెద్దలు విద్యార్థులు విద్యావంతులు పురుషులు స్త్రీలు విశ్వా సులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దైవా శీస్సులు పొందుటకు ప్రతి ఒక్కరూ పాల్గొని దైవ కార్య మహెూత్సవములో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసి దైవ ఆశీస్సులు పొందగలరని విచారణ గురువు ఫాదర్ కొత్తపల్లె జోసఫ్ మనోహర్ తెలియజేశారు. కార్యక్రమంలో విచారణ కమిటీ సభ్యులు, ఉప దేశలు గ్రామ పెద్దలు కథోలిక విశ్వాసులు ప్రజలందరూ ఈ దైవ కార్యము నందు కుటుం బంగా, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఫాథర్ కొత్త పల్లె జోసఫ్ మనోహర్ పిలుపు ఇచ్చారు.

# విజయవంతంగా ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి శిక్షణ



పులివెందుల మేజర్ న్యూస్:- పులివెందుల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన 3 రోజుల శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 7నుండి ప్రారంభమైనది ఐ.జి.జి.ఎ.ఎ.ఆర్.ల్ పులివెందుల లో నిర్వహించిన ఈ శిక్షణలో 8వ, 9వ బ్యాచ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిక్షణలో ప్రకృతి వ్యవసాయ విధానాలు, వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారీ, ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్, విత్తన గుళికలు (సీడ్ పెల్లటైజేషన్), ప్రకృతి వ్యవసాయ సూత్రాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తమ క్షేత్రస్థాయి పనితీరును మెరుగుపర్చుకోవ డంతో పాటు, రైతులకు సమర్థవంతమైన మద్దతునివ్వగల స్థాయికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేసేందుకు అవసరమైన అంశాలను ఈ శిక్షణ ద్వారా వివరించారని ఆయన అన్నారు. సిబ్బందికి మండల మరియు గ్రామ స్థాయిలో కె.ఎ.పి కన్వర్జెన్స్ సమావేశాలను నిర్వహించే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి. ప్రవీణ్ కుమార్, ఎ.పి.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది హాజరయ్యారు.

## జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను కొనసాగించాలి

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్





ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను కొనసాగించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండే టట్లు ప్రవేశపెట్టిన వ్యాయామ విద్యను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యాయామ విద్య ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను ఇతర సబ్జెక్టులకు మార్పు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వ్యాయామ విద్యకు విద్యార్థులను దూరం చేసి నట్టేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇంటర్ స్థాయి లో విద్యార్థులు చాలా చురుకుగా స్పోర్ట్స్‌లో పాల్గొంటూ స్టేట్, నేషనల్, స్థాయి లో ఆడుతూ వారి గోల్ కనపరుస్తూ సర్టిఫికెట్లు సంపాదించుకొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు తెచ్చుకునేవారని రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో భర్తీ చేయాల్సిన ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 199 పిడి పోస్టులు ఇతర సబ్జెక్టులకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అనేది స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం చేసిన ప్రభుత్వంగా మిగిలిపోతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ నిర్ణయం వల్ల విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసే అవకాశం లేకుండా పోతుందని ఈ నిర్ణయం వల్ల విద్యార్థులు కూడా క్రీడల్లో పాల్గొనేందుకు వెనుకడుగు వేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పుడున్న టెక్నాలజీలో వ్యాయామ విద్యను ప్రోత్సహించకుంటే విద్యార్థులకు శారీరక ఫిట్నెస్ లేకపోవడం వల్ల చిన్న చిన్న పనులు కూడా చేసుకోలేని పరిస్థితుల్లో తయారవుతూ రకరకాల జబ్బులతో వయసుతో సంబంధం లేకుండా హార్ట్ స్ట్రోక్ రావడం జరుగుతుందని వారన్నారు విద్యార్థులు మానసికంగా శారీరక ఫిట్నెస్ కలిగి ఆరోగ్యకరంగా ఉండాలంటే కచ్చితంగా వ్యాయామ విద్యను ప్రోత్సహించాలని తక్షణమే ఈ నిర్ణయాన్ని కూటమి రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి: సిపిఐ




**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** ములిగే నక్కపై తాటికాయ పట్టేట్టుగా ప్రజల ఆర్థిక పరిస్థితి బాగాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై పెనుబారం మోపిందని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపిందని వారన్నారు ఒకవైపు నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చెబుతూనే మరోపక్క పెట్రోల్ డీజిల్ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం కాలం కావస్తున్న ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారన్నారు నరేంద్ర మోడీ ప్రధాని అయినప్పటి నుండి కూడా ఈ దేశ ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదని వారన్నారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోతే పెద్దఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని వారన్నారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితను కలిసిన జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మంగళవారం పులివెందులలోని శ్రీకర్ కళ్యాణమండపంలో జరిగిన పులివెందుల నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు. పులివెందుల నియోజకవర్గ సమస్యల గురించి డాక్టర్ హరీష్ మంత్రి సవితకు మరియు పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి వివరించడం జరిగింది. డాక్టర్ హరీష్ పులివెందుల జనసైనికుల సమస్యల గురించి మంత్రి సవితకు సవినయంగా వివరించడం జరిగింది. మంత్రి సవిత మాట్లాడుతూ జన సైనికుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకులు యువరాజు, ప్రసాద్, షరీఫ్, ఉదయ్, వేంపల్లి నాయకులు పసుపులేటి శ్యామ్, శివ, దేవా, మల్లీ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## వై వియూలో ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: ప్రణాళిక బద్ధమైన కృషి, పట్టుదల, విజయతీరాలను చేర్చుతాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి అన్నారు. యోగి వేమన యూనివర్సిటిలో మంగళవారం నాడు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు యూనివర్సిటీలో ప్లేస్మెంట్ సెల్ ఆధ్వరంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి ప్రారంభ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాద్ కెరీర్ కనసల్టెంట్ సంస్థ సీఈవో రోహిత్ రావు మాట్లాడుతూ సరైన ప్రణాళిక, క్రమశిక్షణ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు మెళకువలను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్స్ అవుతూ అనేక విషయాలను చర్చించారు. ప్లేస్ మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి. విజయ భారతి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఈ కార్యక్రమం ఉపయోగకరమైనదని సంతృప్తి వ్యక్తం చేశారు. తగిన మెళకువలు నేర్చుకుని ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ప్లేస్ మింట్ సెల్ సభ్యులు డా. గణేష్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో హైదరాబాద్ కెరీర్ కనసల్టెంట్ సంస్థ పత్తిని, హృత్విక్,మణికంత, ప్రియ, మేఘన,సాకేత్, అభినయ, కళాశాల అధ్యాపకులు రజని,హరినాథ్రెడ్డి, రవి, రామ్ ప్రసాదరెడ్డి, నిరోషా, అనంత కుమార్, రాజశేఖర్, వెంకటరమణ, సుధీర్ కుమర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాపురం పుణ్యక్షేత్రంలో వైభవంగాఏకాదశి ఉత్సవాలు

### గరుడ వాహనంపై విహరించిన శ్రీ మహాలక్ష్మి సమేతమోక్ష నారాయణుడు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం మండలం పరిధిలోని రామపురం పుణ్య క్షేత్రంలో నిత్య కళ్యాణ దేవత మూర్తులుగా వెలుగొందుతున్న శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల ఆలయంలో మంగళవారం ఏకాదశి వేడుకలు ఆలయ నిర్వాహకులు కాశిభట్ల సాయినాథ్ శర్మ సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి భక్తులు ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. కామాదా ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఉదయం ప్రత్యేకంగా అభిషేకం కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షం నారాయణస్వామి వార్లు గరుడ వాహనంపై మాడవీధులలో విహరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల వార్షిక - వీడ్కోలు వేడుకలు




**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్:** పులివెందులలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఏపిఆర్ 18 (మంగళవారం) వార్షి కోత్సవ మరియు వీడ్కోలు సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల కరపాండెట్ ఏ నారాయణ రెడ్డి మాట్లా డుతు విద్యార్థులు కష్టపడి చదివి భవిష్య తను సుఖమయం చేసుకోవాలని విద్యార్థులు నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా డైరెక్టర్ పి వి . సుబ్బా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో నెగ్గాలని వివరిం చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వై. నారాయణ రెడ్డి మాట్లా డుతుం వార్షిక నివేదికను మరియు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడా పోటీలలో నెగ్గిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీరజ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి

### జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యా ణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నా రు.మంగ్లవారం ఆయన మాట్లాడుతూ సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగిం దని చెప్పారు. ఈ ప్రమాదంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయని అన్నారు. అదే విధంగా ఊపిరి తిత్తుల్లోకి పొగ వెళ్లిపోవడంతో ఇబ్బందులకు లోనయ్యాడని అన్నారు.మార్క్ శంకర్ ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్య టనలో ఉన్న పవన్ కల్యాణ్‌కు ఈ విషయం తెలిసిం దని,పర్యటన రద్దు చేసుకుని సింగపూర్ వెళ్లాలని అధికారులు, నాయకులు సూచించారని పేర్కొన్నారు. అరకు సమీపంలోని కురిడి గ్రామం సందర్శిస్తానని ఆ గ్రామ గిరిజనులకు నిన్న మాట ఇచ్చానని కాబట్టి ఆ గ్రామం వెళ్ళి వారితో మా ట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకొంటాన'ని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తి చేసి వెళ్తానని తెలిపారు. మన్యంలో పర్యటన ముగించుకొని పవన్ కల్యాణ్ విశాఖ చేరుకుంటారు. అక్కడి నుంచి సింగపూర్ వెళ్ళేందు కు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

## యాక్టివ్? ఆంధ్రా రూపకల్పనల సర్కార్

### విద్యార్థులకు మానసిక వికాసం



కడప ప్రతినిధి - **మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను క్రీడల్లోనూ తీర్చిదిద్దాలని రాష్ట్ర విద్యాశాఖ దృష్టిసారించింది. పిల్లల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు 'యాక్టివ్ ఆంధ్ర' కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతోంది. ఆడటం వల్ల విద్యార్థుల మానసిక వికాసంతోపాటు గెలుపోటములను సమానంగా తీసుకునే స్ఫూర్తి అలవడి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని భావిస్తోంది. ఇందుకు దిల్లీ పాఠశాలల్లో అమలు చేసిన నమూనాపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవి సెలవుల వరకు ప్రయోగాత్మకంగా మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బడుల్లో విద్యార్థులను 5-8, 9-14, 15-19 ఏళ్లుగా విభజిస్తారు. వారికి ఆసక్తి ఉన్న ఆటలను రోజుకో గంట చొప్పున ఆడిస్తారు. బడుల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి క్రీడల కోసం మల్టీ కోర్టులు ఏర్పాటు చేస్తారు. పరుగు పందెం, ఇతర క్రీడల కోసం ట్రాక్‌లు నిర్మిస్తారు. వ్యాయామ ఉపాధ్యాయులకూ ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఈ ఫలితాలను పరిశీలించి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని విద్యాశాఖ భావిస్తోంది. యాక్టివ్? ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగైదు పాఠశాలలకు ఓ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఆ తరువాత పాఠశాలల్లో రాణించిన వారిని ఈ కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక శిబిరాలకు పంపి అక్కడ మెరికల్లా తీర్చిదిద్దాలని అధికారులు భావిస్తున్నారు. విద్యార్థుల్ని చిన్నప్పటి నుంచే ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని ప్రాథమిక బడుల్లోని విద్యార్థులపై ఎక్కువ దృష్టిపెడుతున్నారు. వీరికి పదేళ్లపాటు శిక్షణ ఇచ్చిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేస్తారు. జూనియర్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల స్థాయిలోనూ క్రీడలు నిర్వహించాలనే ప్రణాళికను రూపొందించారు. ప్రాథమిక స్థాయిలో మొదట విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడం జరుగుతుంది. ఏ విద్యార్థికి ఏ క్రీడల్లో ఉత్సాహం ఉంది. ఎందులో ప్రతిభ చూపుతున్నాడో గుర్తిస్తారు. అలాంటి వారికి చదువుతోపాటే ప్రత్యేక శిక్షణ ఇస్తారు. పాఠశాలల్లో స్పోర్ట్స్ కరిక్యులమ్‌ను రూపొందిస్తారు. ఇందుకోసం విద్యాశాఖ 'స్వోక్యోయియా ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ టెక్నాలజీ' సంస్థతో కలిసి పని చేస్తుంది. ఏదేమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి యాక్టివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు.